

## మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**టీ మీడియా, నవంబర్ 26,భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన తోట దేవి ప్రసన్న బుధవారం

మిగతా 3లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 15
సంచిక : 90
పేజీలు : 3
గురువారం, నవంబర్ 27, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### .-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా, నవంబర్ 26,ఖమ్మం:**జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల



చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు.నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్డ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని, 708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్అండ్‌బి రహదారులకు
# రూ. 60 వేల కోట్లు

### -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 26,నల్లగొండ:**తెలంగాణ రాష్ట్రంలో రూ.60 వేల కోట్లతో ఆర్ అండ్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు, మహబూబ్ నగర్ %-% నల్లగొండ రహదారిని నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ తో సహా నిర్మించేందుకు ఉద్దేశించి రూ.50 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేషి పురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ధర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దర్వేషిపురం వద్ద ఇదివరకే 12 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డుతో పాటు , సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్ కట్టించామని తెలిపారు. అలాగే కొత్తపల్లి ముషంపల్లి రహదారుల తోపాటు ,జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని, ఏఎంఆర్పి కాలువల లైనింగ్ కు 450 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా సెంట్రల్



మీడియన్,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, బైపాస్ రహదారి చేపట్టామని తెలిపారు.గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా బస్సులు ఏర్పాటు చేసామని, 5 లక్షల రూపాయలతో ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, రైతు భరోసా, సన్న బియ్యం ,సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఇల్లు లేని పేదవారు ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపు ఉండేలా చూసామని, తన నియోజకవర్గంలో 18 కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో గ్రామాల స్వరూపాలను మారుస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో దశలవారీగా ఇల్లు లేని వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని, నల్గొండ నియోజకవర్గంలో కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాలలో మహిళల చేత రైస్ మిల్లుల నిర్వహణకు రైస్ మిల్లు కట్టించి ఇస్తామని, తద్వారా వారికి వచ్చే లాభాన్ని మహిళా సంఘాలు

మిగతా 3లో

## నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ..

### 9 కేంద్రాలు ఏర్పాటు: ఎంపీడీవో



**టి మీడియా, నవంబర్ 26 ,నెల్లికుదురు:**ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్పంచ్ ఎన్నికలు పురస్కరించుకొని నేడు ఈనెల 27 నుంచి 29 వరకు సర్పంచి,వార్డు సభ్యులు అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సి ఉంటుందని ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు. మండలంలోని 31 గ్రామపంచాయతీలు ఏ గ్రామం అభ్యర్థులు ఏ సెంటర్లో వేయాలో ప్రకటించారు. 9 నామినేషన్స్వీకరణకేంద్రాలనుఏర్పాటు చేసినట్లుచెప్పారు. నెల్లికుదురుజెపి నామినేషన్స్వీకరణ కేంద్రంలోనెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి, రామన్నగూడెం.వావిలాల జిపిలో:వావిలాల, ఆలేరు,బోటిమీది తండ,రాజ్య తండ.నరసింహులగూడెం జిపిలో: నరసింహుల గూడెం,కాస్యతండ,బంజర,హేమ్లతండ. మునిగలవీడు జిపిలో: మునిగలవీడు,శ్రీరామగిరి,మదనతుర్తి. పార్వతమ్మ గూడెం జిపిలో: పార్వతమ్మ గూడెం,రావిరాల,దుర్గ భవాని తండ,వస్రాం తండ.నైనాల జిపిలో: నైనాల,జామ తండ,రత్తి రామ్ తండ,నల్లగుట్ట తండ. హనుమాన్ నగర్

మిగతా 3లో

## ఎస్పీ శబరిష్ పోలీస్ స్టేషన్లు సందర్శన



**టి మీడియా నవంబర్ 26,ఇనుగుర్తి /నెల్లికుదురు:**మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీ డా.శబరీష్కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ తో పాటు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ను సీఐ సత్యనారాయణ తో కలిసి బుధవారం సందర్శించారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు.బౌగోలిక మ్యాప్ ద్వారా మండలాల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయితీ ఎన్నికల దృష్యా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలన్నారు.ఇనుగుర్తు సరిహద్దు చెక్ పోస్ట్ వివరాలు అడిగారు. కొత్తగా ఏర్పడిన పోలీస్ స్టేషన్ అయినందున ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వహిస్తు ఎల్లపుడు అందుబాటులో ఉండాలన్నారు. సమస్యత్మక ప్రాంతాల పై ద్రుష్టి

మిగతా 3లో

# గంటల తరబడి ఛాంబర్ తలుపులు మూత

**-రహస్య సమావేశాలు కోసం..?**

**-వ్యవహారాలపై అనుమానాలు**



**టీ మీడియా, నవంబర్ 26, ఖమ్మం రూరల్:**సాయంత్రం ప్రారంభం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు "అ..." సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిరంతరంగా సమావేశాలు కొనసాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సమయంలో గంటల తరబడి ఛాంబర్ తలుపులు మూసివేసి రహస్యంగా చర్చలు జరుపుతున్నారని, అయితే ఆ సమావేశాల్లో ఏం జరుగుతుందో బయట ఉన్న ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొన్నదని విమర్శలు వినిపిస్తున్నారు ప్రజా సేవల కోసం ఉద్దేశించబడిన కార్యాలయంలో ఈ విధమైన గోప్య వ్యవహారాలు జరగడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. రిజిస్ట్రేషన్ కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులు, క్రయవిక్రయదారులు, డాక్యుమెంట్ రైటర్లు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అధికారులు బయటకు వచ్చిన తర్వాతే పనులు పూర్తి కావడం వల్ల ప్రజలు అనవసరంగా సమయం, ధనం నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పని నిమిత్తం వచ్చిన వారిని లోపలికి అనుమతించకుండా నిర్బంధించడం వల్ల కార్యాలయ పనితీరుపై ప్రశ్నార్థకంగా మారింది.సమయంలో సబ్ రిజిస్ట్రార్ చుట్టూ కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు ఎప్పుడూ తిరుగుతూ, వారే కార్యాలయ వ్యవహారాలను నియంత్రిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. వారి సూచనల మేరకే పనులు జరుగుతున్నాయన్న విమర్శలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిస్థితి కార్యాలయ పారదర్శకతపై తీవ్రమైన సందేహాలను రేకెత్తిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం ప్రజాపాలన స్ఫూర్తికి విరుద్ధమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఎవరెవరో కార్యాలయల్లో ?**

సబ్ రిజిస్ట్రార్ చుట్టూ ఎప్పుడూ కొంతమంది



అనుమానాస్పద వ్యక్తులు తిష్టవేసుకుని, వారే ఎవరి పని ఎప్పుడు జరగాలన్నది నిర్ణయిస్తున్నారన్న ఆరోపణలు కూడా ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తున్నాయి. అధికారులకన్నా వీరి మాటకే ఎక్కువ విలువపడుతోందన్న విమర్శలు భగ్గుమంటున్నాయి.

**కొద్దిమంది ప్రయోజనాల వేదిక**

ప్రజా సేవల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయం గా మారడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అవమానమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు స్థానంలో నోట్లే నడుస్తున్నాయా? అన్న ప్రశ్నలు ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి.

# చట్టాన్ని పారదర్శకంగా అమలు



ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 26,ఖమ్మం:**సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లో ఆర్టిఐ కమీషనర్, బుధవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పీల్లను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో వివిధ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూలి గత 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో చాలా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో జిల్లాల పర్యటన చేపట్టామని అన్నారు. చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలిజిల్లాలోని ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన జంటను ఆశీర్వదించిన నాయకులు

**టీ మీడియా, నవంబర్ 26, సింగరేణి (కారేపల్లి):** మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీ బిక్య తండ గ్రామానికి చెందిన ధారావత్ లక్ష్మణ్- బుచ్చి ల కుమార్తె ఆశ-సురేష్ కుమార్ ల వివాహ వేడుకకు బుధవారం మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అనుచరుడు , గిరిజన నేత అజ్మీర వీరన్న హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మాలోత్ రాంజీ, బానోత్ పద్మమోహన్, అజ్మీర అరుణ, గ్రామస్తులు భూక్యా లక్ష్మణ్ నాయక్, వాంకుడోత్ రమేష్, వాంకుడోత్ నందియా నాయక్, భూక్యా ప్రసాద్, వాంకుడోత్ లక్ష్మణ్ గూగులోత్ రమేష్, బాదావత్ దేవిలాల్ , లచ్చు నాయక్ , భూక్య రాంకీ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..

**- బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు**

**టి మీడియా నవంబర్ 26 నెల్లికుదురు:**స్థానిక ఎన్నికలలో సర్పంచులు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో గెలుపొంది సత్తా చాటుదామని బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎన్నికలలో పోటీ చేసే బిజెపి అభ్యర్థుల వివరాలను నెల్లికుదురులో బుధవారం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం అవినీతి రహిత, సంక్షేమ,అభివృద్ధి ఫలాలను అందిస్తున్న దృష్ట్యా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ మదన్ లాల్, పర్ని ప్రభాకర్ రెడ్డి,పాపారావు, రాస యాకిరెడ్డి,జాటోత్ యుగంధర్,బాదావత్ సురేష్, మండల ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు గ్రామ బూత్ అధ్యక్షులు సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**టీ మీడియా, నవంబర్ 26,వరంగల్** :బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు భార్గవి రెడ్డి-హృదయ్ కుమార్ రెడ్డిలను ఆశీర్వదించారు.బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కుమార్తె భార్గవి రెడ్డి పెళ్లి ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో ఘనంగా జరిగింది.హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన అన్నలు కిషన్, దేవేందర్,మాజీ ఎంపీ కవిత తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**బూర వారి వివాహ వేడుకలో**

వరంగల్ తూర్పు గిర్మాజీపేట్ బొడ్రాయి వాస్తవ్యులు,అత్యంత ఆత్మీయ బంధువులు బూర రమేష్ బాబు సునీత దేవి దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు సాయి వెంకట్- రిషిత లను పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఈ కార్యక్రమంలో వారి ఆత్మీయ బంధువులు గూడ సతీష్. బూర సురేష్. రంగరాజు దయాకర్. బూర సతీష్.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు



## అధికారుల ఎన్నికల కోడ్ ఉల్లంఘన

**-తహసిల్దార్ఐ,కెపి కార్యాలయాల్లో పార్టీ పోస్టర్లు**

**టీ మీడియా, నవంబర్ 26, సింగరేణి (కారేపల్లి):**సింగరేణి మండలం పరిధిలో ఎన్నికల కోడ్ అమలు పేరిట అధికారులు 41 గ్రామాల్లో పోస్టర్ల తొలగింపులో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నారు. శిలావిగ్రహాలు, చౌరస్తాలు, గోడలుఎక్కడ పార్టీ పోస్టర్లు కనిపించినా వెంటనే తొలగిస్తున్నాం అని చెబుతున్నారు.అయితే ఇదే అధికారులు తమ కార్యాలయాల ఎదుట నియమాలు ఉల్లంఘించబడుతున్నా మాత్రం స్పందించకపోవడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. తహసిల్దార్ కార్యాలయం, ఐకెపి కార్యాలయం గోడలపై, తలుపులపై రాజకీయ పార్టీ పోస్టర్లు అంటించినా కూడా ఎవ్వరూ పట్టించుకోకపోవడం ప్రజల్లో చర్చనీయాంశమైంది.ప్రజల విషయంలో చట్టం కఠినం%ౌ% అధికారులు తమ దగ్గరే జరగుతున్న కోడ్ ఉల్లంఘనను చూడరా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద రాజకీయ ప్రకటనలు పూర్తిగా నిషేధమని ఎన్నికల నిబంధనలు స్పష్టంగా చెబుతున్నా%ౌ% అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పార్టీ పోస్టర్లు వెంటనే తొలగించి, బాధ్యులిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎన్నికల శాఖను కోరుతున్నారు.






## ప్రమాదం జరుగుతేనే స్పందిస్తారా

**-విరిగిన కరెంటు స్తంభంపై నిర్లక్ష్యం**

**టీ మీడియా, నవంబర్ 26, సింగరేణి ( కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సింగరేణి గ్రామంలో గల విశాల సహకార పరపతి సంఘం (సొసైటీ)కార్యాలయం ముందు వారం రోజులుగా విరిగిన కరెంట్ స్తంభం గ్రామస్తుల ప్రాణాలకు నిత్యం ముప్పు వాటిల్లుతున్నా, విద్యుత్ శాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదు. సింగరేణి నుండి పేరుపల్లి వెళ్లేదారిలో, సొసైటీ కార్యాలయం వద్ద వారం రోజులుగా విరిగిపోయి ఉండి ప్రమాదకరంగా వాలిపోయిన కరెంటు స్తంభాన్ని ఇప్పటికీ మార్చకపోవడం చూసి ప్రజలు ఆగ్రహంతో మండిపడుతున్నారు.ఏ సమయంలో ఆ స్తంభం ఎప్పుడేం అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి. పిల్లలు, వృద్ధులు, రోడ్డు మీదుగా వెళ్లే వారు అల్లాడిపోతుండగా అధికారులు మాత్రం ఫిర్యాదులు స్వీకరించి ఫైళ్లను ఎక్కడో దాచిపెట్టినట్టే ఉన్నారు.

ఏదైనా ప్రమాదం జరుగుతేనే విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తారా ....అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులలో మార్పు రావాలని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు.ప్రాణాలకు ప్రమాదం ఏర్పడితే బాధ్యత ఎవరిది? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోంది.కనీసం ఇప్పుడు అయినా విద్యుత్ శాఖ మేల్కొని స్తంభాన్ని మార్చి ప్రమాదాన్ని తొలగించాలని గ్రామస్థులు కలసి డిమాండ్ చేస్తున్నారు.




## కిట్స్ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**టీ మీడియా, నవంబర్ 26,కోదాడ:** కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ కళ్యాణి మల్టీ స్పెషలిటీ డెంటల్ క్లినిక్ వారిచే బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కళ్యాణి గొంతు, దంత వైద్య నిపుణులు డాక్టర్ వంగవీటి కళ్యాణిచే విద్యార్థినులకు దంతాలు పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అధ్యాపకులు రమేష్, స్రవంతి, రాజేష్, వైద్యశాల సిబ్బంది సాయి, లక్ష్మి విద్యార్థినులు పాల్గొన్నారు.



## జాగిలాలతో పోలీసులు తనిఖీలు

**టీ మీడియా, నవంబర్ 26,టేకులపల్లి:** మత్తు పదార్థాలను కనిపెట్టేందుకు జాగిలాలతో పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్ర భాను ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ ను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి మండలంలోని పాత గంజాయి నేరస్తుల ఇళ్లల్లో, నిర్మాణుష్య ప్రదేశాలలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, జాగిలంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మండలంలోని పలుచోట్ల టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




### మున్సిపల్ పరిధిలో

# ఎన్నికల కోడ్ ఉండదు

### -కలెక్టర్ జితేష్ వి పాటిల్

**టీ మీడియా, నవంబర్ 26, భద్రాద్రి కొత్తగూడెం- :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ ఉండదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి లో గ్రామ పంచాయతీ ఎన్నికలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి విడత ఎన్నికలకు గురువారం నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. మూడు విడతలుగా జరిగే ఎన్నికల్లో మొదటి విడత 11వ తేదీన పోలింగ్ జరుగుతుందని అదే రోజు కౌంటింగ్ చేసి ఫలితాలు వెల్లడిస్తారన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉందని, రాజకీయ నాయకులు సమావేశాలు, సభలు నిర్వహించకూడదన్నారు. ముఖ్యమంత్రి పర్యటన యధావిధిగా ఉంటుందన్నారు. యూనివర్సిటీ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నందున దాని ప్రారంభోత్సవానికి అభ్యంతరం ఉండదని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాల్లో ఎన్నికల ప్రచారాలు చేసుకునే ముందు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి ప్రచురణ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీపీఓ అనూష, సుధీర్, జిల్లా పంచాయతీ కార్యాలయం రమణ, డీపీఆర్ఓ హస్గర్ పాల్గొన్నారు.

# ప్రతిష్ఠ పెరిగేలా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ'

**టీ మీడియా, నవంబర్ 26,కొత్తగూడెం :** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో పర్సనల్ జనరల్ మేనేజర్లు జి.వి. కిరణ్ కుమార్ , ఏజీఎం మురళీధర్ రావు బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియాన్ని సందర్శించి, జరుగుతున్న పనులను సమీక్షించారు. కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ ఈ నెల 28 నుండి 30 వరకు కొత్తగూడెం ఏరియాలో జరుగనున్న నేపథ్యంలో గ్రౌండ్ లెవెలింగ్, కబడ్డీ కోర్టులు, స్టేజ్ ఏర్పాట్లు, క్రీడాకారుల వసతి గృహాల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేం రాజు ఆదేశాల మేరకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారుఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఏ చిన్న నిర్లక్ష్యం లేకుండా, జాప్యం చోటు చేసుకోకుండా, వివిధ కమిటీల మధ్య సమన్వయం పెంచి టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఈ క్రీడలను శ్రద్ధగా నిర్వహించడం వల్ల భవిష్యత్‌లోనూ కొత్తగూడెం ఏరియాకు కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించే అవకాశాలు పెరుగుతాయన్నారు. అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ %డ% ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసి. పాస్సైట్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్.అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి తదితరులు గ్రౌండ్ ను పరిశీలించి తక్షణం పూర్తి చేయాల్సిన పనులను సంబంధిత విభాగాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు,



సీనియర్ పిఓ మతిన్, డివై ఎస్ఈ (సివిల్) కె.రాజా రామారావు, కోఆర్డినేటర్ బి.భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్లు సిహెచ్.సాగర్, కె.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కే.గులాం గౌస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ను

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ఆమెను అభినందించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు ఉత్సాహం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై పలు సలహాలు ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఉన్నారు.

## ఆర్అండ్ బి రహదారులకు

పంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు .ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో నిర్మించిన బొట్టు గూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్ లో ం ా ( ష ్ ఴ వ ు ు ఖ య వ ు ం ( తి చేతులమీదుగాప్రారంభిస్తామనిమంత్రివెల్లడించారు.నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, కంపచెట్లను తొలగించడం, బ్రాహ్మణవెల్లెముల ద్వారా చెరువులను నింపడం వంటివి చేసామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ శబరిష్ పోలీస్ స్టేషన్లు సందర్శన

సారించాలని నెల్లికుదురు ఇనుగుర్తి ఎస్ఐలకు సూచించారు. సిబ్బందితో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వాహించాలని చెప్పారు.వారి వెంట కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఇనుగుర్తి ఎస్.ఐ కరుణాకర్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్లు

తండా జిపి లో:హనుమాన్ నగర్ తండ,రాజుల కొత్తపల్లి,సీతారామపురం.ఎర్రబెల్లి గూడెం డీపీలో: ఎర్రబెల్లిగూడెం,కాచికల్,బడి తండ. మేచరాజుపల్లి జిపిలో:మేచరాజు పల్లి,పెద్దతండ, సౌల్లతండ లలో నామినేషన్స్ సమర్పించాలని తెలిపారు.

## కళ్యాణ వేదికకు శంకుస్థాపన

**టీ మీడియా, నవంబర్ 26, ఎర్రుపాలెం**

మండల పరిధిలోని జమలాపురం సదా శివాలయం గుట్ట వద్ద స్వామి వారి కళ్యాణ వేదిక నిర్మాణానికి బు ధవారం అర్చకులు ఉప్పల విజయ దేవశర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపనకా ర్యక్రమాన్ని నిర్వహించారు.జమలా పురం గ్రామానికి చెందిన స్వర్గీయ వీ రమాచినేని రామచంద్రరావు కుమా రులు వీరమాచినేని సుభాష్చంద్ర బాబు,వెంకట కృష్ణారావు(నాని)విత రణతో స్వామి వారి కళ్యాణ వేదిక నిర్మాణంనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణారావు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వది నం సందర్భంగా ప్రతి సంవత్సరం శి వకళ్యాణం నిర్వహిస్తున్నామనిదాని కి ప్రత్యేక వేదికనునిర్మిస్తున్నామన్నా రు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి కార్యదర్శి ఎ ల్ వి నారాయణరెడ్డి,మూల్పూరి శ్రీ నివాసరావు,గొల్లపూడి వెంకటేశ్వర రావు,వాసిరెడ్డి శివ కుమారి,నిర్మాణ దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నా రు.

## ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యుడు 'కేవీలు' జన్మదిన వేడుక

**టీ మీడియా, నవంబర్ 26, సత్తుపల్లి**

సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు (కేవీలు), అతని కుమారుడు డాక్టర్ ఆకాష్ జన్మదిన వేడుకను ఆసుపత్రిలోని ఆయన ఛాంబరులో పలు విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది బుధవారం ఘనంగా జరిపారు. తండ్రి, తనయుని పేరున తయారు చేయించిన కేక్‌ను వారి చేతుల మీదుగా కట్ చేయించి పంచారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.



## కస్నాతండాలో బీసీలపై వివక్ష

**టీ మీడియా, నవంబర్ 26,ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని కస్నాతండా గ్రామంలో 1,200 ఓట్లుకు ఎనిమిది వార్డులు ఉన్నవని, 8 వార్డుల్లో 4 జనరల్‌కు, మరో 4 వార్డులు ఎస్టీలకు కేటాయించడం జరిగిందని సీపీఎం పాలేరు డివిజన్ నాయకుడు భూక్య నాగేశ్వరరావు తెలిపారు. అయితే గ్రామంలో సుమారు 400 మంది బీసీ ఓటర్లు ఉన్నారని, 400 మంది బీసీలు ఉన్నా కనీసం జనాభా ప్రాతిపదికన రెండు వార్డులు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు పున:పరిశీలన చేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన వార్డులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీలందరినీ ఐక్యం చేసి మండల పరిషత్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఊరుబండి చంద్రయ్య, అవిరేణి నాగరాజు, నాగుబండి రవి పాల్గొన్నారు.



## పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవికి పదోన్నతి.

**టీ మీడియా, నవంబర్ 26, ముదిగొండ**

మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత మూడు సంవత్సరాలుగా వైద్యాధికారిగా విధి నిర్వహణ చేస్తున్న డాక్టర్ అంకం అరుణాదేవికు వైద్య ఆరోగ శాఖలో ప్రోగ్రాం ఆఫీసర్గా (పిఓ) పదోన్నతి లభించింది.దీంతో వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ వినూత్నంగా డాక్టర్ అరుణాదేవి తలపై పూలు చల్లి,ఆసుపత్రిలో బుధవారం ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ అరుణాదేవి వృత్తిపట్ల అంకితభావం,నిజాయితీతోపాటు,ఆసుపత్రికి వైద్యానికి వచ్చే రోగుల పట్ల సేవా దృక్పథంతో మమతను చూపుతు,ఓపికతో వైద్య సేవలు అందిస్తుంది.వైద్య సిబ్బంది పట్ల తన వ్యవహార శైలినే,డాక్టర్ అరుణాదేవికి గుర్తింపు నిచ్చింది. ఆస్పత్రిలో సిబ్బంది వినూత్నంగా శు భాకాంక్షలు తెలపటంతో డాక్టర్ అరుణాదేవి ఆనందాన్ని వ్యక్తం చేసింది.తమ పట్ల సహ ఉద్యోగులు చూపించిన ప్రేమకు,భావోద్వేగానికి గురై డాక్టర్ అరుణాదేవి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.విధుల పట్ల సిబ్బందితో,కలిసిమెలిసి అకుంఠదీక్షతో పనిచేయటమే వలనే,సిబ్బందితో ఇంత మంచి సత్కారం అందుకున్న వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవిని మండల ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో హెూమియో వైద్యాధికారి నస్రీన్, సిహెచ్ఓ మధుసూదన్ రావు,సూపర్వైజర్ లత,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.